కుటుంబ సభ్యులకు ఒకేచోట ఓట్లు

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఆగస్టు 29: కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా, ఒకే వార్డులో ఓట్లు ఉండేలా ప్రక్రియను వందశాతం పూర్తి చేస్తామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సీ పార్థసారథి హైదరాబాద్ నుంచి గురువారం పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 325 గ్రామ పంచాయతీలు ఉండగా, ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 3.85 లక్షల ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎన్నికల పర్యవేక్షకుడు విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ

కాశీబుగ్గ: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంతోపాటు ఆరెపల్లిలోని పట్టణ ఆరో గ్య ఉపకేంద్రాన్ని కలెక్టర్ సత్య శారద తని ఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. వైద్యాధికారులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, నోడలాఫీసర్ మోహన్‌సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

సంఘీభావం తెలుపుతున్న కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్

గీసుగొండ, ఆగస్టు 29: బీసీ డిక్లరేషన్ అమలు చేసి, బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్, బీఆర్ఎస్ నాయకుడు సాంబారి సమ్మారావు, ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ భిక్షపతి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమారస్వామి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం వారు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేసి మాట నిలుపుకోవాలని సూచించారు. జనాభాలో సగం ఉన్న తమకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం బీసీలంతా ఏకమై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణను విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ ప్రజాసంఘాల నాయకులు అజయ్ కుమార్, నవ్య, తుప్పరి రంజిత్‌కుమార్, కర్ణకంటి రామూర్తి, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

గాంధీ, రాధాకృష్ణన్ విగ్రహాల ఆవిష్కరణ

గాంధీ, రాధాకృష్ణన్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, రోటరీ క్లబ్ బాధ్యులు

నర్సంపేటరూరల్, ఆగస్టు 29: నల్లబెల్లి మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ అంకుర-వరంగల్ సహకారంతో వీటిని ఏర్పాటు చేయగా, ఎంఈవో చదువుల సత్యనారాయణ, రోటరీ క్లబ్ అంకుర-వరంగల్ అధ్యక్షుడు మహ్మద్ అలీ ఆవిష్కరించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని ఎంఈవో సూచించారు. పిల్లలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లడె రవీందర్, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి జక్కుల సుభాష్, కోశాధికారి పుల్లూరి శ్రీధర్, కనకం అనూష, శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, మహేందర్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు అవకాశం

పోచమ్మమైదాన్, ఆగస్టు 29: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాలశాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తెలంగాణ నుంచి అర్హత, నైపుణ్యం కలిగిన, సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌కు అవకాశం ఉందని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీలో ఆరోగ్య సంరక్షణ కార్మికులు, నర్సులకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో టామ్‌కామ్ ద్వారా అక్కడ చదువుకోవడానికి మూడేళ్ల నర్సింగ్ ఇంటర్నేషనల్ డిగ్రీని పొందటానికి అవకాశం ఉందని తెలిపారు. అనంతరం నర్సుకు నెలకు రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు వేతనం లభిస్తుందన్నారు. ఇంటర్‌లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది, 18నుంచి 30 ఏళ్లలోపు వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి జర్మనీలో ఉంచడానికి ముందు హైదరాబాద్‌లో ఆరు నెలలపాటు జర్మనీ భాషలో శిక్షణ ఇస్తారని వెల్లడించారు. రెజ్యూమ్‌ను ఈ నెల 30 వరకు tomcom.germany gmail.comకు మెయిల్ ద్వారా పంపించాలని కోరారు. వివరాలకు 6302292450, 7901290580 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బ్యాంక్ ఎదుట రైతుల ఆందోళన


ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

నర్సంపేటరూరల్, ఆగస్టు 29: నల్లబెల్లిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఎదుట గురువారం రైతులు ఆందోళన చేశారు. బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తీరును నిరసిస్తూ బీజేపీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల పత్రాలతో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి తడక అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా పంట రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా బ్యాంక్ అధికారులు పాటించడం లేదని ధ్వజమెత్తారు. వ్యక్తిగత రుణాలు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామని నల్లబెల్లి ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ చెప్పడంతో చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బొట్ల నరేశ్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలి

- ధ్యాన్‌చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- కలెక్టర్ సత్య శారద
- ఘనంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి

క్రికెట్ ఆడుతున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

కాశీబుగ్గ, ఆగస్టు 29: క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలని కలెక్టర్ సత్య శారద అన్నారు. భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడోత్సవ ర్యాలీని ఆమె గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేటరోడ్డులోని వెంకట్రామ జంక్షన్ నుంచి కాశీబుగ్గ ఓసిటీ మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధ్యానచంద్ సేవలను గుర్తుచేసుకుంటూ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. విద్యార్థులు చిన్నతం నుంచే చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా పిల్లలు దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయన్నారు. ఒలింపిక్స్‌లో నాలుగుసార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్‌చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ చాటాలని యువతకు సూచించారు. అనంతరం క్రీడాకారులు, కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించారు. కార్యక్రమంలో క్రీడల అధికారి సత్యవాణి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నర్సంపేటరూరల్/కరీమాబాద్/పర్వతగిరి/చెన్నారావుపేట/నర్సంపేట/దుగ్గొండి: క్రీడ లు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని నర్సంపేట మండలంలోని గురిజాల హైస్కూల్ హెచ్ఎం గుడిపూడి రాంచందర్‌రావు అన్నారు. పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్పిత, చంద్రశేఖర్, సాధిక్, చంద్రకళ, రాయబోసు, రవికుమార్, రవీందర్ పాల్గొన్నారు. నల్లబెల్లిలోని శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌లో డైరెక్టర్ భిక్షపతి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఇన్‌చార్జి కవిత, రెజ్లింగ్ కోచ్ రవీందర్ జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి పాల్గొన్నారు. వరంగల్ ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. జాతీయ జూడో అసోసియేషన్ కోశాధికారి కైలాశ్ యాదవ్ హాజరై ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు. పర్వతగిరి మండలంలోని ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ కందకట్ల ప్రకాశ్, హెచ్ఎం రాములు, అసిస్టెంట్ హెడ్ మాస్టర్ రమేశ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. పీఈటీ సురేశ్, సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం రాగిశశిధర్ పాల్గొని విద్యార్థులకు ఆటల పోటీలు న్విహించారు. సంతోష్‌కుమార్, బాలాజీరావు, మాధవి, మొగిలి, సుందర్, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు. ధ్యాన్‌చంద్ జయంతిని బాలాజీ విద్యా సంస్థల్లో నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు. దుగ్గొండిలో రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ స్పోర్ట్స్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆదర్శవాణి హైస్కూల్ విద్యార్థులు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి పిరమిడ్స్ వేశారు. రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి సుధాకర్, కందికొండ రాజు, ఆదర్శవాణి పాఠశాల ప్రిన్సిపాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

అధిక సాంద్రత పత్తి సాగుపై శిక్షణ

కరీమాబాద్, ఆగస్టు 29: పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత గల పత్తి సాగుపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్ ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నాగభూషణ్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక లాభాలు పొందొచ్చన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఖానాపురం, ఆగస్టు 29: బుధరావుపేటలో గురువారం రుణమాఫీ కాని రైతుల నుంచి వ్యవసాయాధికారులు దరఖాస్తులు స్వీకరించారు. 13 మంది రైతులు దరఖాస్తులు అందించారని ఏవో శ్రీనివాస్ తెలిపారు. ఆన్‌లైన్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో మధ్యాహ్నం వరకే దరఖాస్తులు స్వీకరించామని, మరికొన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాల్సి ఉందన్నారు.

మండల కమిటీ సభ్యులు వీరే..

ఎన్‌హెచ్ఆర్‌సీ మండల నూతన కార్యవర్గం

నర్సంపేటరూరల్, ఆగస్టు 29: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సీ) మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ ఇబ్రహీం అలీ, ప్రధాన కార్యదర్శిగా తండా శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఆకుతోట రాజు, ఎండీ అహ్మద్‌పాషా, అధికార ప్రతినిధిగా ఆవుల దినేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బదావత్ సుమన్, గుగులోత్ రవిరాథోడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా ఎన్నికల కన్వీనర్ కోమాండ్ల శ్రీనివాస్ వ్యవహరించారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి బైండోవర్

గీసుగొండ/చెన్నారావుపేట, ఆగస్టు 29: మచ్చాపురం శివారులో గురువారం బైక్‌పై గుడుంబా తరలిస్తున్న మూడు నవీన్‌ను పట్టుకున్నట్లు ఎక్సైంజ్ సీఐ తాతాజీ తెలిపారు. సంగెం మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన అతడి నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ రియాజుద్దీన్ ఎదుట రూ.2లక్షలకు బైండోవర్ చేసినట్లు తెలిపారు. అలాగే, చెన్నారావుపేట మండలం అడ్డబాట తండాకు చెందిన భూక్యా రాజు బైండోవర్ ఉల్లంఘించినందుకు తహసీల్దార్ ఆదేశాల మేరకు రూ. 70వేల జరిమానా విధించారు. ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

వరి పంటకు అందని నీరు

నీరందని పంట పొలాలు

ఖానాపురం, ఆగస్టు 29: పాకాల ఆయకట్టు పరిధిలోని జాలుబంధం కాల్వ పారకంలోని చివరి ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు. సరస్సు నిండా నీరున్నా పంట కాల్వల్లో గుర్రపు డెక్క, ఆకు, సిల్ట్ పేరుకుపోయింది. నీటి ప్రవాహానికి అడ్డుగా మారడంతో జాలుబంధం కాల్వ ద్వారా నీరు పంటలకు చేరక ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు వర్షాలపైనే ఆధారపడిన రైతులు, వానలు కురవని పరిస్థితుల్లో పంట పొలాలకు నీరందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పంట కాల్వలో పేరుకుపోయిన సిల్ట్, చెత్తాచెదారం తొలగించాలని అన్నదాతలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహ్మదాపురంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

దుగ్గొండి/పర్వతగిరి, ఆగస్టు 29 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె దవాఖాన డాక్టర్ పృథ్వీరాజ్ సూచించారు. దుగ్గొండి మండలం మహ్మదాపురంలో గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 85మందికి వైద్య పరీక్షలు చేసి ఏడుగురి రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన వారికి మందులు అందించారు. కలుషిత నీరు తాగొద్దని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే తీసుకోవాలని, దోమ తెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చాణక్య, ఏఎన్ఎం సరిత, ఆశ కార్యకర్త రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలం సోమారం జమాల్‌పురంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, పర్వతగిరి ఎస్సీ గురుకుల పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ ఉదయ్‌రాజ్, యశ్విని 141 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

యెలగం శ్రీనివాస్ మరణం తీరని లోటు


శ్రీనివాస్‌కు నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

పోచమ్మమైదాన్, ఆగస్టు 29: మాజీ కార్పొరేటర్ యెలగం శ్రీనివాస్ మృతి తీరని లోటని భవన నిర్మాణ ట్రస్ట్ నాయకులు అన్నారు. కొత్తవాడలోని పద్మశాలీ సంఘం భవనంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం శ్రీనివాస్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యెలగం చిన్న కొమురయ్య, వలుస వెంకటస్వామి, మాటేటి రాములు, యెలగం చిన్న భద్రయ్య, తవటం రాజమల్లు, దాసరి రాజయ్య, యెలగం చిన్న వీరస్వామి, వావిలాల భిక్షపతి, తుల రాజమల్లు, డాక్టర్ మంత్రి లింగమూర్తి, కొలిపాక మదనయ్య, మండల శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట/నర్సంపేటరూరల్, ఆగస్టు 29: నర్సంపేటలో ఎమ్మెల్యే క్యాంపు నూతన కార్యాలయాన్ని దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట మండలంలోని రాములునాయక్‌తండాలో గురువారం రాత్రి తీజ్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరైన కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు.

డీసీహెచ్ఎస్‌గా డాక్టర్ రామ్మూర్తి బాధ్యతల స్వీకరణ

నర్సంపేట, ఆగస్టు 29: జిల్లా వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌గా డాక్టర్ రామ్మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో ఈ మేరకు ఆయన విధుల్లో చేరారు. డాక్టర్ రామ్మూర్తిని వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గిడుగు రామ్మూర్తి చిరస్మరణీయుడు

- శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సతీశ్
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గిర్మాజీపేట: రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ సతీశ్

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్/గీసుగొండ/దుగ్గొండి/కరీమాబాద్, ఆగస్టు 29: తెలుగు భాషకు పట్టంగట్టిన గిడుగు రామ్మూర్తి చిరస్మరణీయుడని శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సతీశ్ అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి సందర్భంగా గురువారం కళాశాల ఆవరణలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మేకల లింగమూర్తి, పరాశరం జయకృష్ణ, శ్రీధర్ల కుమారస్వామి, శెట్టి దేవరాజు, యెగ్గడి సుస్మిత, కళాశాల సిబ్బంది రవీందర్, రాజు, లింగయ్య, వనమ్మ పాల్గొన్నారు. కొత్తవాడలోని ప్రభుత్వ గిర్మాజీపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, గేయ, పద్యపఠన, జానపద, బుర్రకథ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం పి.నాగమణి, ఉపాధ్యాయులు పి.శకుంతలదేవి, ఎం.భూపాల్, పీఎస్ హెచ్ఎం శ్యామలరావు, ఉపాధ్యాయులు దుర్గం రవి, భాస్కర్, అప్సర్, సంపత్‌కుమార్, జ్యోతికుమారి, అరుణ్‌కుమార్, రమాదేవి, కృష్ణ, సురేశ్ పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో తెలుగు భా షా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు కవి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వే శారు. ఈ సందర్భంగా దూరవిద్య కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్సా అన్నారు. మా తృభాషను మార్చిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు రాజ మౌళి, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని దుగ్గొండి మండల వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులకు పద్య, పఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ తెలుగు భా షాభివృద్ధికి గిడుగు వెంకటరామ్మూర్తి ఎంతో కృషి చేశారని కొనియాడారు. టీచర్లు గీత, సుమలత, సుధీర్ కుమార్, వెంకన్న, ప్రదీప్, రాధిక పాల్గొన్నారు. రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేస్తున్న విద్యార్థి సుభోద్‌శర్మ

నర్సంపేట మెడికల్ కాలేజీలో తొలి అడ్మిషన్

నర్సంపేట రూరల్, ఆగస్టు 29: నర్సంపేటలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఆలిండియా కోటలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సుభోద్‌శర్మ గురువారం తొలి అడ్మిషన్ పొందాడు. ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్‌దాస్‌కు ఆయన జాయినింగ్ రిపోర్టు అందించాడు. కార్యక్రమంలో ఈఎన్‌టీ హెచ్‌వోడీ డాక్టర్ పరశురాం, ఆప్తమాలజీ హెచ్‌వోడీ డాక్టర్ దామోదర్, ఫార్మలజీ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీదేవి, మైక్రోబయోలజీ హెచ్‌వోడీ డాక్టర్ కేశవ్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ఆర్థోపెడిక్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మక్కల ధర పైపైకి..

క్వింటాల్‌కు రూ. 2936

కాశీబుగ్గ, ఆగస్టు 29: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం మక్కలకు రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ సీజన్‌లోనే అత్యధికంగా క్వింటాల్‌కు రూ. 2,936 ధర లభించినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. మార్కెట్ చరిత్రలోనే ఈ ధర రికార్డు అని పేర్కొన్నారు. సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన చొల్లేటి నాగిరెడ్డి ఆరు బస్తాలు తీసుకురాగా, జయసాయి ట్రేడర్స్ ఖరీదు వ్యాపారి కొనుగోలు చేశాడు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు ఇచ్చిట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల తెలిపారు. శనివారం వారాంతపు యార్డు బంద్, ఆదివారం వారాంతపు సెలవు, సోమవారం అమావాస్య సందర్భంగా సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు బల్దియా ఎదుట ప్రజా ధర్నా

కరీమాబాద్, ఆగస్టు 29: డివిజన్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం వరంగల్ మహానగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ప్రజా ధర్నా నిర్వహించనున్నట్లు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. సమస్యలపై కమిషనర్, మేయర్‌కు వినతిపత్రాలు అందజేసినా పనులు చేయడం లేదని ధ్వజమెత్తారు. కాలనీల్లో మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధర్నాలో డివిజన్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం

కరీమాబాద్, ఆగస్టు 29: ఫోర్టురోడ్డులోని శివశక్తి వినాయక మందిరంలో గణపతి శివలింగ నందీశ్వర సహిత పార్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సం అందరి సహకారంతో విజయవంతమైందని కమిటీ సభ్యుడు అచ్చ వినోద్‌కుమార్ తెలిపారు. ఉత్సవాల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

నర్సంపేటరూరల్, ఆగస్టు 29: నల్లబెల్లి మండలంలో ఎరువుల దుకాణాలను గురువారం ఏవో రజిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలు, ధరల పట్టికలను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వాలని వ